




# ఈకాలం

THE HONEST TELUGU DAILY








మంగళవారం 27-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :88 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి.

పేజి 2లో ▶

# మోదీ తలపాగా.. ఉర్సులా డ్రెస్:



దిల్లీ: దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు.ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు.

పేజి 2లో ▶

# హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

- తెలంగాణ రైజింగ్-2047: రాష్ట్రాన్ని మూడు ప్రధాన ఎకానమీ జోన్లుగా విభజించి, సరికొత్త అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకోవడం.
- మేడారం అభివృద్ధి: ఈ ప్రాంత అభివృద్ధి కోసం 251 కోట్లు కేటాయించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకానికి పెద్దపీట.



# నిర్మలమ్మ పద్దు.. లెక్కలేసింది వీళ్లే..!




మరికొద్ది రోజుల్లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వరుసగా తొమ్మిదోసారి ఆర్థిక పద్దు ను ప్రవేశపెట్టి.. మాజీ మంత్రి పి.చిదంబరం రికార్డును సమం చేయనున్నారు. ఫిబ్రవరి 1న లోక్‌సభ వేదికగా ఆమె చేయబోయే బడ్జెట్ ప్రకటనలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ మూడో హయాంలో ప్రవేశపెట్టనున్న మూడో పూర్తిస్థాయి బడ్జెట్ ఇది. ఈ సందర్భంగా కేంద్ర పద్దు లెక్కలేసిన నిర్మలమ్మ టీమ్ ఎవరో చూద్దాం..! పేజి 2లో ▶

## తెలంగాణ లోక్‌భవన్‌లో ఎట్‌హోం.. ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం




## రిపబ్లిక్ డేలో 'సిందూర్' స్పెషల్.. సైనిక సత్తాను చాటిన పరేడ్




# మేడారంలో న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు..



- అంతర్జాతీయ గుర్తింపు: న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారం జాతరను సందర్శించడం విశేషం. ఆదివాసీ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనుబంధాన్ని ఇది చాటిచెబుతోంది.
- సాంస్కృతిక సమ్మేళనం: మేడారం గద్దెల సాక్షిగా మావోరి తెగవారు తమ సంప్రదాయ "హాకా" నృత్యాన్ని ప్రదర్శించడం, వారితో కలిసి మంత్రి సీతక్క అడుగులు వేయడం ఒక అద్భుతమైన ఘట్టం.
- ప్రకృతితో అనుబంధం: "ఆదివాసీ సంస్కృతికి భాషలు, సరిహద్దులు లేవని.. ప్రకృతిని ప్రేమించే తత్వం అందరినీ ఒకటి చేస్తుంది" అని మంత్రి సీతక్క చెప్పిన మాటలు అక్షర సత్యం.



మేడారం: సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు భక్తులు పోటెత్తుతున్నారు. విదేశాల నుంచి కూడా భక్తులు వచ్చి గద్దెలను దర్శించుకుంటున్నారు. న్యూజిలాండ్?కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు సోమవారం మేడారాన్ని సందర్శించారు. మంత్రి సీతక్క చొరవతో వీరు ఈ జాతరకు వచ్చారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ తమ సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని ప్రదర్శించింది. మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేశారు. ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని.. ప్రపంచంలో ఎక్కడైనా అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని మంత్రి సీతక్క అన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులకు మంత్రి వన దేవతల దర్శనం చేయించారు. వన దేవతల వైభవం, చరిత్రను స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి తెగ ప్రతినిధులను సన్మానించారు.

# సంపాదకీయం

## ఏది ఉత్తమ చారిత్రక నవల?

కొన్ని సంవత్సరాల క్రితం ఓ పాత పుస్తకాల షాపులో కురుతలైన్ హైదర్ అనే రచయిత్రి ఉర్దూలో రాసిన 'ఆగ్ కా దర్యా' అనే నవల తెలుగు అనువాదం 'అగ్నిధార' చదువుతుంటే ఆ పుస్తకంలో మార్జిన్స్?లో ఒకచోట కనిపించిన మాట "Retrospective falsification". గతాన్ని తలుచుకొని వగచడం అని అనుకోవచ్చు దాని అర్థం. తెలుగులో చారిత్రక నవల గురించి ఆలోచించినప్పుడు నాకు ఇదే మాట గుర్తు వస్తుంది.

అసలు చారిత్రక నవల అంటే ఏంటి? దాని అవసరం ఏంటి? అని ఒక చరిత్ర విద్యార్థిగా నన్ను నేను ప్రశ్నించుకున్నప్పుడు-- చరిత్ర అంటే మానవాళి చేసిన ఓ గొప్ప ప్రయాణం తాలుకూ కథ అనిపిస్తుంది. దానిని తెలుసుకోవడానికి అకడమిక్ చరిత్ర పుస్తకాలు ఇబ్బడి ముబ్బడిగా దొరుకుతాయి. కానీ, చరిత్ర పుస్తకాలతో వచ్చిన సమస్య ఏంటంటే అవన్నీ సంవత్సరాలు, తేదీలు, సంఘటనలుగా విభజించబడిన ఒక బోరింగ్ సబ్జెక్టుగా కనిపిస్తుంది. అలాంటప్పుడు సామాన్యజనాలకి లేదా పాఠకులకి చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి చారిత్రక నవలలు, సినిమాలు చాలా ఉపయోగపడతాయి. అయితే ఈ సంద ర్భంలో సినిమాలని పక్కనపెట్టి నవలల గురించి మాట్లాడుకుంటే తెలుగులో చారిత్రక నవల అనగానే మొదటగా అడివి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ, నోరి నరసింహశాస్త్రి, ముదిగొండ శివప్రసాద్ పేర్లు గుర్తొస్తాయి. అయితే వీళ్ళందరి రచనల్లోనూ ఉండే ఒక లక్షణం-- గతకాలపు వైభవాన్ని, మనం కోల్పోయిన గొప్ప జీవితాన్ని మనకు అంటే పాఠకులకు ఒక విధంగా చూపిస్తూ పాఠకులకు కొంత మైమరపునూ, "అయ్యో, ఆ కాలంలో మనం లేకపోయామే" అన్న బెంగనూ కలిగించే విధంగా ఉంటాయి. చరిత్ర మీద ఆసక్తి కలిగించడానికి ఈ తరహా నవలలు మొదట్లో కొంత ఉపయోగపడ్డా, ఇవే చరిత్ర అనుకొని పొరబడే ప్రమాదం కూడా ఉంది. గోనగన్నారెడ్డి గజదొంగగా మారి రుద్రమదేవికి సాయం చేశాడని నేను చాలాకాలం నమ్మాను. అది అడివి బాపిరాజు గారి చమత్కారం అని తర్వాత తెలిసింది. ఒకనాటి తెలుగు పాఠకులందరికీ గుర్తు ఉన్న చారిత్రక నవల తెన్నేటి సూరి 'చంఘిజ్?ఖాన్'. ఆ నవల ఆంధ్రపత్రికలో సీరియల్?గా వస్తున్నప్పుడు, ఎవరో పాఠకులు అడిగారట "నువ్వు చంఘీజ్ ఖాన్ కథ రాస్తున్నావా? లేదా వారం వారం ఈ దేశంలో జరిగే రాజకీయాలు రాస్తున్నావా?" అని. మంగోలియా ప్రజలకు తెలుగువారి జీవన విధానం గురించి ఏమీ తెలిసి ఉండకపోవచ్చు గానీ తెలుగు పాఠకులకి మధ్యయుగాల నాటి మంగోల్ ప్రజల జీవన విధానం గురించి చాలా బాగా తెలుసు అంటే అది తెన్నేటి సూరి గొప్పతనం అనే చెప్పుకోవాలి.

ఈ మధ్య వేరే భాషలకి చెందిన కొన్ని విశిష్టమైన చారిత్రక నవలల తెలుగు అనువాదాలు చదివాను. వాటిలో ముఖ్యమైనవి మరాఠీలో శరణ్ కుమార్ లింబాలే రాసిన 'సనాతన్', కన్నడలో వసుధేంద్ర 'తేజో తుంగభద్ర', తమిళంలో జయమోహన్ 'వెళ్లయానై (తెల్ల ఏనుగు)', రా. ముత్తునాగు 'సులుంతీ' నవలలు. వీటిలో 'సనాతన్' నవల మహారాష్ట్ర ప్రాంతంలో జరిగిన చరిత్రాత్మక బీమా కోరేగావ్ యుద్ధానికి ముందు ప్రారంభమై, స్వాతంత్ర్యోద్యమం వరకూ నడుస్తుంది. 'తేజో తుంగభద్ర' విజయనగర సామ్రాజ్య కాలంలో భారత, యూరోప్ దేశాలను కలిపిన వ్యాపారం నేపథ్యంగా నడుస్తుంది. జయమోహన్ 'తెల్ల ఏనుగు' నవల మద్రాస్ నగరం నేపథ్యంలో, 1870లలో బెంగాల్ నుంచి మద్రాస్ వరకూ వ్యాపించిన భయంకరమైన కరువుని కళ్ళకి కట్టినట్టుగా చూపిస్తుంది. రా. ముత్తునాగు 'సులుంతీ' నవల 17వ శతాబ్దంలో మధురై నాయకరాజుల పాలనలో అక్కడ తలెత్తిన రాజకీయ పరిణామాలను చూపిస్తూ, మాధవుడు అనే ఓ మంగలి ప్రధాన పాత్రగా నడిచే కథ. ఈ కథ వస్తుపరంగానూ, రచనాపరంగానూ ఎంతో విశిష్టమైనది. వీటన్నింటిలోనూ పాఠకుడు తనని తాను చూసుకుంటాడు. అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు కాస్త మంచి కాలంలోనే బతుకున్నాం అనే ఓ అవగాహన కలుగుతుంది.

ఆ కోవకి చెందిన నవలలు తెలుగులో ఉన్నాయా? అని వెతికితే, నాకు వెంటనే గుర్తు వచ్చేది, బండి నారాయణస్వామిగారి 'శప్తభూమి' నవల. పద్దెనిమిదవ శతాబ్దపు రాయలసీమ చరిత్రనూ ప్రజల సుఖదుఃఖాలనూ కళ్ళకు కట్టినట్టు చూపించిన నవల అది. నవల చివరిలో కథానాయకుడు బిల్లే ఎల్లప్ప చేసే ప్రాణత్యాగాన్ని పాఠకులు అంత సులభంగా మర్చిపోలేరు. ఈ నవలను పాఠకులు కూడా ఎంతో ఆదరించారు. మళ్ళీ అదే రచయిత నుంచి చరిత్రలో మరికొంత వెనక్కి వెళ్ళి రాసిన నవల 'కడపటి యుద్ధం'. విజయనగర సామ్రాజ్య పతనానికి కారణమైన 'కడపటి యుద్ధం', చరిత్రలో 'తళ్ళికోట యుద్ధం'గా, 'రక్కసి తంగడి యుద్ధం'గా పేర్కొన్న యుద్ధం. యుద్ధానికి ముందు విజయనగర పట్టణం లోపల, ఆ కాలపు అంతఃపురాల నేపథ్యంగానే కాక, పంచమవాడలు, వేశ్యావాటికలు, వర్తకబజారులు, రాజులు, బంటులు, బానిసలు సానులు, వ్యాపారులు ప్రధాన పాత్రలుగా ఎంతో ఆసక్తికరంగా ఆరువందల పేజీల నిడివితో రచయిత మనల్ని చెయ్యి పట్టుకొని తనవెంట ఆ కాలానికి తీసుకుపోతారు. ఇలాంటివే తెలుగులో మరికొన్ని రచనలను ఉదహరించుకోవచ్చు. పండరంగని అద్దంకి శాసనం ఆధారంగా కరణం బాలసుబ్రమణ్యం పిళ్ళై రాసిన 'బోయకొట్టములు పండ్రెండు' మంచి చారిత్రక నవల. చాళుక్యుల, పల్లవుల రాజకీయాల మధ్య ఒక చిన్న రాజ్యం ఎలా నలిగిపోయింది, అసలు ఒక రాజ్యం ఎలా పుడుతుంది, దాని నిర్మాణం ఎలా జరుగుతుంది, అభివృద్ధి ఎలా జరుగుతుంది, అలాగే ఎలా పతనం అవుతుందనే అంశాలను ఈ నవలలో రచయిత ఎంతో నేర్పుతో వివరిస్తారు. చారిత్రక కథల సంకలనాలు తెలుగులో అరుదు. ప్రస్తుత కాలంలో తెలుగులో చారిత్రక కాల్పనిక రచనకి ఎంతో కృషి చేస్తున్న రచయిత సాయి పాపినేని. ఆయన రాసిన 'ఆంధ్రపథం' తెలుగువారి అందరి ఇళ్లలోనూ ఉండదగ్గ పుస్తకం. నేటి తరం యువతకి అసలు ఒక జాతిగా తెలుగువారి మూలాలను బృహత్శిలాయుగం (ఎవస్త్రుశ్రీఠ్ష్ఠఙఎ జూవతీఱశీ) నుంచి 1953లో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేవరకూ రకరకాల కాలాలలో, దాదాపుగా ప్రాంతానికి ఒక కథ చొప్పున రాసిన అద్భుతమైన రచన ఇది.

ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, ఏది ఉత్తమ చారిత్రక నవల?

చాలామంది 'హిస్టారికల్? ఫిక్షన్?' అనే దానిని విరోధాబాస (జూఖతీఖనశీఇ) అంటారు. అంటే, చరిత్రే ఓ కల్పన, మళ్ళీ చరిత్ర ఆధారిత కాల్పనిక నవలా? అని. "=వ ఎశీఅర్‌తీబవ్‌ఱఅస్త్ర్ ష్ట్రవ జూఖర్ ఒఠష్ట్ర్ ష్ట్రవ ంఎఱవత్‌ఱటఱఎ ఎవ్‌ష్ట్రశీం" అనేది చరిత్ర అనేదానికి అకడమిక్ స్కాలర్స్ ఇచ్చే నిర్వచనం. ఉత్తమ చారిత్రక నవల అనే దానికి నిదర్శనంగా నాకు అనిపించింది ఏంటంటే-- గతకాలపు వైభవాన్ని,

# మోదీ తలపాగా.. ఉర్సులా డ్రెస్:

మొదటి పేజీ తరువాయి

ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ (×అఎఖు-జుఖ) మధ్య స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

## తెలంగాణ లోక్‌భవన్‌లో ఎట్‌హోం.. ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు.

## రిపబ్లిక్ డేలో 'సిందూర్' స్పెషల్.. సైనిక సత్తాను చాటిన పరేడ్

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలు మన సైనిక బలగాల సత్తాను చాటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన ఈ వేడుకల పరేడ్‌లో 'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి 'బ్యాటిల్ అరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు (=వజూబఎశ్రీఱఎ ఋఖఎ ్రాఖతీఖసవ)లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్ ' థీమ్‌తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్- లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్‌స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం కనువిందు చేసింది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్లు, నాగ్ క్షిపణి వ్యవస్థలు, ధనుష్ తుపాకులు, డ్రోన్లను ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో వినియోగించిన ఎస్-400 క్షిపణి వ్యవస్థ ఆకట్టుకుంది. మరోవైపు, గగనతలంలో యుద్ధ విమానాలు వివిధ ఆకృతుల్ని ఏర్పరిచాయి. ధ్రువ్ చాపర్ 'సిందూర్' జెండాతో కనిపించింది.

# నిర్మలమ్మ పద్దు.. లెక్కలేసింది వీళ్లే..!

మొదటి పేజీ తరువాయి

**అనురాధ ఠాకూర్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి:**

బడ్జెట్ రూపకల్పనలో ప్రధాన అధికారి ఈమెనే. 2026-27 సంవత్సరానికి వనరుల కేటాయింపుతో స్థూల-ఆర్థిక ఫ్రేమ్‌వర్క్‌ను ఈమే నిర్ణయిస్తారు. బడ్జెట్ డాక్యుమెంట్లను సిద్ధం చేసే బడ్జెట్ డివిజన్‌కు నాయకత్వం వహిస్తారు. ఆర్థికశాఖ అధికారిగా అనురాధకు ఇదే తొలి బడ్జెట్. 1994 హిమాచల్ కేడర్ ఐఏఎస్ అధికారిణి అయిన అనురాధ.. గతేడాది జులైలో ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా బాధ్యతలు అందుకున్నారు. ఈ పదవి చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ ఈమే కావడం విశేషం.

**అరవింద్ శ్రీవాత్సవ, రెవెన్యూ కార్యదర్శి:**

బడ్జెట్ ప్రసంగంలోని పార్ట్-బిలో ఉండే పన్ను ప్రతిపాదనలను రూపొందించేది ఈయనే. ఆదాయ పన్ను, కార్పొరేట్ ట్యాక్స్ వంటి ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ, కస్టమ్స్ వంటి పరోక్ష పన్నుల లెక్కలన్నీ ఈయన బృందమే పర్యవేక్షిస్తుంది. రెవెన్యూ కార్యదర్శిగా అరవింద్‌కు ఇదే తొలి బడ్జెట్ అయినప్పటికీ.. ఆర్థిక మంత్రిత్వ శాఖలో పనిచేసిన అనుభవం ఉంది. గతంలో ఆయన బడ్జెట్ డివిజన్‌కు జాయింట్ సెక్రెటరీగా వ్యవహరించారు. ఈసారి ఆర్థిక పద్దులో కస్టమ్స్ సుంకాలు, టీడీఎస్ హేతుబద్ధీకరణ వంటివి ఉండొచ్చన్న అంచనాలున్నాయి.

కేంద్ర బడ్జెట్‌లో.. రక్షణ రంగ కేటాయింపులపై భారీ అంచనాలు!

**ఉమ్లున్‌మంగ్ వ్యూల్నామ్, ఎక్స్‌పెండిచర్ సెక్రెటరీ:**

కేంద్ర ప్రభుత్వ పర్స్‌కు ఈయనే గార్డియన్. ప్రభుత్వ వ్యయాలు, రాయితీ హేతుబద్ధీకరణ, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను పర్యవేక్షిస్తారు. ద్రవ్య లోటును పరిమితం చేయడంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్గనిర్దేశనం చేయడం వంటివి ఉమ్లున్‌మంగ్ బృందం చూస్తుంది.

## హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్: రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు. భద్రతా బలగాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. "ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్-2047ను ఆవిష్కరించింది. హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా దీన్ని రూపొందించింది. ఈ డాక్యుమెంట్ సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా ప్రభుత్వం విభజించింది. మూడు కీలక రంగాల కోసం దీన్ని ఏర్పాటుచేస్తోంది. ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించాం. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గతేడాది నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కింది. 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. సన్న వడ్లపై క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నాం. ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780 కోట్లు చెల్లించాం. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ.. దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. భూ వివాదాలు పరిష్కరించేలా భూభారతి చట్టం తీసుకొచ్చాం. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాల భర్తీని పూర్తి చేశాం. ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు కల్పించింది" అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తన

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

మొదటి పేజీ తరువాయి

ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# స్వర్ణాంధ్ర- 2047

## లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి



అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ - మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఆగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు.

అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారి పలు కార్యక్రమాలు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి . పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.మొదటగా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీలో నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమానికి హాజరై భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపతిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.తదుపరి జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జంగంపేట బీఆర్ఎస్ నాయకులతో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అలాగే సోలకపల్లిలో జిన్నారం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పార్టీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలు మరియు పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలు మరియు పార్టీని మరింత బలోపేతం చేసే



అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.లి ఈ సమావేశాలన్నింటి ముఖ్య అజెండా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం అని పేర్కొన్నారు. ఈ క్రమంలో పార్టీ బలోపేతానికి అవసరమైన సర్వేలు నిర్వహించి, గెలుపు అవకాశాలు ఉన్న అర్హులైన అభ్యర్థులకే టికెట్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు.

– ఈ కార్యక్రమాల్లో జిన్నారం మున్సిపాలిటీ ఇంచార్జ్ పాల సాయి గారు, ఇంద్రేశం మున్సిపాలిటీ ఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్ గారు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణ గారు, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి గారు, పటాన్?చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ గారు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ గారు, ఇంద్రేశం మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి గారు, జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్ గారు,జిన్నారం స్థానిక ఇంచార్జి ఎక్స్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి,మాణిక్ యాదవ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**–బాబు జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల వేయడం జరిగింది.**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం జోగిపేట పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు అజ్జిగల్ల నర్సింలు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ



కుల మతం భేదం లేకుండా అందరూ మన మూడు రంగుల భారతదేశ జెండాను గౌరవించాలి. అదేవిధంగా ఎందరో మహనీయులు మనకోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా మన భారతదేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలు విడిచారు. ఆ మహనీయుల వలె ప్రతి ఒక్కరు మన ఇంటి నుంచి తయారు కావాలని అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జోగ్యల్ల రాజు, సలహాదారులు బుడోళ్ల లక్ష్మణ్, మల్లేష్, నవీన్ కుమార్ గోపాలకృష్ణ, అశోక్,గంగాధర్, శీను, కుమార్ బన్నీ,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి

**– ఈరోజు అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.**

ఈ సందర్భంగా శేషా రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం భారతదేశ సొంతమని, ఈ రాజ్యాంగాన్ని 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చైర్మన్ గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటు చేశారని దీనిని రూపొందించడానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు సమయం పట్టిందని. అనేక సవరణల తర్వాత 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించబడిందని. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గా గుర్తించబడిందని, అలా రూపొందించిన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమల్లోకి తేవడం జరిగిందని గుర్తుచేశారు. జనవరి 26న అమల్లోకి తేవడానికి ముఖ్య కారణం 1930 జనవరి 26న పూర్ణ స్వరాజ్యం కు భారత జాతీయ కాంగ్రెస్



పిలుపునిచ్చిన రోజు కావడంతో అదే స్ఫూర్తిని కొనసాగించడం లో భాగంగా జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింలు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతాయ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు సాయిబాబా, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్, శేఖర్ పటేల్, విట్టల్, సదానందం,రామ్ రెడ్డి, శ్రీశైలం, నాగరాజు, రాజా గౌడ్, అంజా గౌడ్, సాయిలు, బాల్య నాయక్, ముజీబ్, మదర్, సురేష్ సెట్, దుర్గయ్య, ప్రభాకర్, కృష్ణ, తుకారం, శ్రీనివాస్ గౌడ్, రాజు నాయక్, పాపయ్య, ఆంజనేయులు, సురేష్, యాదగిరి, షరీఫ్, జగన్, శ్రీకాంత్, సాయి గౌడ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కార్యదర్శి సునీల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

**ఈరోజు వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.**

ఈ సందర్భంగా లక్ష్మి శేష రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం భారతదేశ సొంతమని, ఈ రాజ్యాంగాన్ని 1947 ఆగస్టు 29న డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ గారు చైర్మన్ గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటు చేశారని దీనిని రూపొందించడానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు సమయం పట్టిందని. అనేక సవరణల తర్వాత 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించబడిందని. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గా గుర్తించబడిందని, అలా రూపొందించిన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమల్లోకి తేవడం జరిగిందని గుర్తుచేశారు. జనవరి 26న అమల్లోకి తేవడానికి ముఖ్య కారణం 1930 జనవరి 26న పూర్ణ స్వరాజ్యం కు భారత జాతీయ కాంగ్రెస్ పిలుపునిచ్చిన రోజు కావడంతో అదే స్ఫూర్తిని కొనసాగించడం లో భాగంగా జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ,శ్రీకాంత్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు కాజా , డైరెక్టర్లు, రాజు, హాబీబ్, నాగయ్య, లక్ష్మణ్ , దిగంబర్ , మార్కెట్ కమిటీ అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం ఉదయం పరామర్శించారు.సౌమ్య హెల్త్ కండీషన్‌ను నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర వైద్యులు మంత్రికి వివరించారు.సౌమ్యకు ఇలా జరగడం అత్యంత దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు.ధైర్యంగా ఉండాలని, సౌమ్య పూర్తిగా కోలుకుంటుందని సౌమ్య తల్లి



చంద్రకళ, సోదరుడు శ్రావణ్‌ను మంత్రి ఓదార్చారు.సౌమ్య పూర్తిగా కోలుకునే వరకూ మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యత తమదేనన్నారు.సౌమ్యను పరామర్శించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎక్సైజ్, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు.ఈ క్రమంలో నిజామాబాద్‌లో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం. ఇందులు కారకులైన ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తాం.సౌమ్య ఆరోగ్య పరిస్థితి నిన్నటి కంటే మెరుగైనప్పటికీ, ఇంకా ఆమె కండీషన్ క్రిటికల్‌గానే ఉంది.నిమ్స్‌లో సుశిక్షితులైన సీనియర్ వైద్యుల బృందం, సౌమ్యకు అత్యాధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది.సౌమ్య సంపూర్ణంగా కోలుకుటుందని ఆశిస్తున్నాం.ఆమె కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వానిది.విధి నిర్వాహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు.నిందితులపై ఇప్పటికే హత్యాయత్నం కేసు నమోదు చేయించాం.

# చిమ్మాపూర్ గ్రామపంచాయతీలో. ఘనంగా గణతంత్ర వేడుకలు.



కంది మండలం చిమ్నాపూర్ గ్రామపంచాయతీలో ఘనంగా 77. వ.గణతంత్ర వేడుకలు జరుపుకోవడం జరిగింది గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్. గ్రామ ఉపసర్పంచ్ మోతిలాల్ . వార్డు మెంబర్లు . మాజీ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ. టిఆర్ఎస్ పార్టీ .బిజెపి పార్టీ. అతీతంగా చిమ్మాపూర్. గ్రామంలో యువజన నాయకులు. టీజేఆర్ యువసేన నాయకులు . గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు చిన్నలు ఆడపడుచులు అధిక సంఖ్యలో వచ్చి 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## కొండాపూర్ మండలం.. అలియాబాద్ గ్రామ ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు. చింతా చింతా సాయినాథ్.

కొండాపూర్ మండలం అలియాబాద్ గ్రామంలో ముస్లిం మైనార్టీ మత పెద్దలు సోదరులు దర్గా ఉరుసు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినారు. ఆ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత



సాయినాథ్ గారు ఈరోజు దర్శించుకుని ముస్లిం మైనార్టీ మత పెద్దలను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. వారితోపాటు పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, వీ:ూ, ఫహీమ్ మాజీ సర్పంచ్ ఉరుసు ఉత్సాహ నిర్వాహకులు,రత్నయ్య అలియాబాద్ గ్రామ సర్పంచ్, ఎం విటల్ మండల మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చింతకుంట మల్ల గౌడ్ మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు, డీ,ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఈ గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, బి ఎల్లయ్య మాజీ ఎస్పై కొండాపూర్, విటల్ ముదిరాజ్ మాజీ ఎస్ఐ కొండాపూర్, పోచయ్య మాజీ సర్పంచ్ అలియాబాద్, అంజన్ కుమార్ గౌడ్ కొండాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు, పెంటయ్య, తదితరులు పాల్గొని ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## బొమ్మరెడ్డిగూడెంలో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్ జైపాల్ నాయక్

చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెం లో సోమవారం నాడు నూతనంగా కూరగాయల మార్కెట్ ను గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్ జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజని గోపాల్



లు ప్రారంభం చేశారు ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతు గ్రామ ప్రజలు మార్కెట్ కు ఇతర గ్రామాలకు వెళ్లకుండా రవాణా భారం లేకుండా గ్రామంలోనే కూరగాయలు మార్కెట్ చేసుకునే విధంగా గ్రామ ప్రజల కోసం మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు చుట్టుపక్కల గ్రామాల గిరిజన తండాల వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్,విశ్రాంత అధికారులు ఖోల విట్టల్,గోపాల్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్ నీలాబాయి రాజు, అశ్విత, మేనక,స్రవంతి,గణపతి శారదా, సర్వన్ నాయక్, మూడ్ రమేష్, ముని లాల్, సురేష్, అకేష్, సంతోష్, ప్రేమ్ లాల్, రేణుక, రుక్మిణి సేవంత లు పాల్గొన్నారు

# అక్షర భారతి మోడల్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుక లు.

ఝరాసంగం మండల కేంద్రంలోని అక్షర భారతి మోడల్ స్కూల్ లో గణతంత్ర వేడుకలు ఘనంగా అంబరాని అంటిన సంబరాలు గా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు విద్యార్థిని విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాల



తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది పాఠశాలలోని చిన్నారుల యొక్క ఆటపాటలు నృత్యాలు డ్రామాలు వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కరోనా నుంచి ఈ గణతంత్ర వేడుకలు నిర్వహించకపోవడంతో 77 గణతంత్ర వేడుకలు నిర్వహించడంతో ఈసారి పెద్ద ఎత్తున విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ మాజీ సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ మరియు బొప్పాన్ పల్లి సర్పంచ్ అమృత్ మైనార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ షకిల్ మాజీ సర్పంచ్ బాలయ్య పాల్గొన్నారు మీరందరికి స్కూల్ కరాస్పాండెంట్ శ్రీనివాస్ శాలువాతో సత్కరించి గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కారెస్పాండ్ శాలువాతో సత్కరించడంతో పాటు గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎమ్మెన్నార్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫసల్వాది లో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ప్రదర్శన ఆకట్టుకుంటోంది.



జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ మరియానాథ్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ వింగ్ కమాండర్ వెంకటగిరి ఊణ పాల్గొని సైన్స్ ఫెయిర్ ను తిలకించారు. జలవిద్యుత్,వ్యవసా యం,నీటిపారుదల, రోడ్డు రవాణా, విద్య-వైద్యం, శాంతిభద్రతల సమస్య పరిష్కారం విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాత్మక పరికరాలు చూపరులను ఆలోచింపజేస్తున్నాయి. పుస్తకాల్లో చదువుకున్న సైన్సును నిత్యజీవితంలో కనిపించి దానికి ఆధునిక సాంకేతికతను జత చేస్తే అనేక సమస్యలను పరిష్కరించవచ్చు అనడానికి ఇక్కడి విద్యర్థులే నిద్రశనం. రెండు రోజులు సాగే ఈ ప్రదర్శనలో సుమారు 150 పైగా నమూనాలను ప్రదర్శసించారు. ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే ఇలాంటి ఆవిష్కరణలకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వేదిక కానుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని, ఎక్కడా అన్యాయం జరగకుండా సమన్యాయం జరగాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమని అన్నారు. తెలంగాణ సాధన కోసం అప్పటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన అనంతరం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా గుణాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేస్తూ నట్టేట ముంచుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజల పక్షాన నిలబడి సుపరిపాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ సీడీసీ చైర్మన్?లు బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, మందుల వరలక్ష్మి, వేణుగోపాల స్వామి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 8

## ప్రముఖ క్యాన్సర్ వైద్యాన్ని పనులు నోరి దత్తాత్రేయుడు కి పద్మభూషణ్ అవార్డు వచ్చే సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు కి పద్మ భూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయనకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కేన్సర్ పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆయన చేసిన కృషికి సరియైన గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నోరి దత్తాత్రేయుడు గారి సేవలను ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం గుర్తించి, ఆయనను సలహాదారుగా నియమించుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో కేన్సర్ మహమ్మారి నివారణ, పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించే విషయంలో దత్తాత్రేయుడు సలహాలు, సూచనలను ప్రభుత్వం తీసుకుంటున్నదన్నారు. ఇప్పటికే



రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కేన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసి, ములుగు వంటి మారుమూల జిల్లాల్లోనూ స్థానికంగా కీమో థెరపీ సేవలను అందిస్తోందన్నారు. కేన్సర్??ను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకొస్తున్నదని తెలిపారు.

## 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్. ఈ కార్యక్రమంలో బీబీపేట్ సర్పంచ్ ఎదుల సాత్విక సాయి కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో సందర్శనకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం..



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నక్షత్ర అనే విద్యార్థిని ఇస్రో సందర్శనకు ఎంపికైననందుకు విద్యార్థిని నక్షత్రను ప్రధానోపాధ్యాయులు సారయ్యలను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అభినందించి జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ,సర్పంచ్ హరీష్ యాదవ్ తో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ. ఏ రంగంలో నైనా ప్రతిభ కలిగిన విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ తరుపున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని అయిన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,ఉపసర్పంచ్ సంతోష్ రెడ్డి,వార్డ్ సభ్యులు నర్సింలు, రవి, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌలాస్ కోట మీద జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను గుర్తుచేశారు. దేశ అభివృద్ధి, సమైక్యత, శాంతి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాలను ఉత్సాహంగా వీక్షించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిన్నారులను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజల్లో జాతీయ భావాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఇస్రోజీవాడి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారుఈ సందర్భంగా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో సంఘం సభ్యులు రాజశేఖర్, ప్రశాంత్, అనిల్, శ్రీకాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పాఠశాల చిన్నారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## ఘనంగా గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవం వేడుకలు..

- ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్య త యుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి వార్డు సభ్యులు గజవాడ శ్రీకాంత్ బీసు సతీష్ పాలకుర్తి శేఖర్ కటికే శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్.. కాళ్లు విరిగాయి..!



సంగారెడ్డి పరిధి ఫసల్వాది దగ్గర ఎంఎన్ఆర్ చౌరస్తా రోడ్డుపై సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడి రెండు కాళ్లు విరిగాయి. క్షతగాత్రుడిని మల్కాపూర్ గ్రామానికి చెందిన అప్పు (35)గా స్థానికులు గుర్తించారు. 108 సిబ్బంది వెంటనే వచ్చి అతడిని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విక్టర్



77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి , వివిధ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## జోగిపేటలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ



అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలోని మొదటగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డాకూరి వెంకటేశం జండాను ఎగరవేశారు తదనంతరం గుమస్త సంఘంలో సంగం అధ్యక్షుడు డాకూరి శంకరయ్య జెండాను ఎగరవేశారు తరువాత గవర్నమెంట్ పశువైద్యశాలలో పశు వైద్యాధికారి జెండాను ఆవిష్కరించడం జరిగింది తర్వాత మున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ కమిషనర్ జెండాను ఆవిష్కరించారు తదనంతరం తాసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ మధుకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది కలిసి జెండాను ఆవిష్కరించారు ఆ తర్వాత గాంధీ పార్క్ లో కమిషనర్ జెండా ఎగరవేశారు తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆఫీసులో చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరించారు ఆ తర్వాత అంబేద్కర్ స్టాచ్ వద్దకు చేరుకొని అంబేద్కర్కు పూలమాలలు వేసి సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మా రాష్ట్ర మార్న?క్రెడ్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి అడ్వకేట్ కిష్టారెడ్డి అల్లె శ్రీకాంత్ మున్సిపల్ మాజీ చైర్మన్ గూడెం మల్లయ్య వైస్ చైర్మన్ ప్రవీణ్ మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్ గోల్ల శరత్ బాబు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ తోట్ల రామకృష్ణ ప్రదీప్ గౌడ్ పడేగేసత్యం ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎండి కాలేద్ తుడుం యాదయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉలువల రాజు జిషాన్ ఆకుల నందు పట్లోళ్ల శ్రీనివాస్ అక్బర్ అలీ గోహరాలి మోదిన్ రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149




ఈకాలం
THE HONEST TELUGU DAILY




Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు!









ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది అందరి సహకారంతో ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికి అందించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77వ గణతంత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును, సాధించిన విజయాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలు, సాంస్కృతిక నృత్య రూపకాలు అలరించాయి. జిల్లాలో అంకితభావంతో విధులు నిర్వహించి, విశిష్ట సేవలు అందించిన వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు, సామాజిక కార్యకర్తలకు,  ఇతరులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ షెడ్ బిజెపి నేత పాయల్ శరత్ ప్రారంభించారు.

- Devender N, Eekalam News








